పసిడి రుణాలకు కళ్లెం!

నిబంధనలను కఠినతరం చేసే యోచనలో రిజర్వుబ్యాంక్



న్యూఢిల్లీ, మార్చి 7: పసిడి రుణాలకు కళ్లెం వేయడానికి రిజర్వు బ్యాంక్ సిద్ధమవుతున్నది. ఇబ్బడిముబ్బడిగా తీసుకుంటున్న గోల్డ్ లోన్లకు చెక్ పెట్టడానికి త్వరలో కఠిన నిబంధనలను అమలులేకి తేవాలని చూస్తున్నది. ఇందుకు సంబంధించి బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఆర్థిక సేవల సంస్థలు జారీ చేస్తున్న గోల్డ్ లోన్లపై నిఘా పెట్టాలని సూచించింది. గోల్డ్ లోన్ తీసుకున్నవారు ఈ నిధులను దేనికి వినియోగిస్తున్నారు.. అసలు బంగారం వారిదేనన్న దానిపై పూర్తి వివరాలు సేకరించాలని బ్యాంకులకు సూచించింది. గడిచిన ఆరు నెలల్లో దేశవ్యాప్తంగా బంగారం తాకట్టుపై రుణాలు 50 శాతానికి పైగా పెరగడంపై ఆందోళన వ్యక్తం చేసిన సెంట్రల్ బ్యాంక్.. దీనిపై ప్రత్యేక దృష్టి సారించింది. ధరలు రికార్డు స్థాయికి చేరుకోవడం వల్లనే రుణాలు అత్యధికంగా తీసుకుంటున్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తీసుకున్న రుణాలు వారు దేనికి వినియోగిస్తున్నారన్న విషయంపై మానిటర్ చేయాలని సూచించింది. రుణాలు తీసుకున్నవారి కుటుంబ వివరాలు, పసిడి వారిదేనా లేకపోతే ఇతరవారు వీరిపై తీసుకుంటున్నారా అనేదానిపై సమాచారం సేకరించాలని పేర్కొంది. ఇటీవల కాలంలో తమవద్ద ఉన్న బంగారాన్ని వేరేవారి పేరుమీద తీసుకొని ఇతర పెట్టుబడులు పెడుతున్నారనే సమాచారం ఆధారంగా ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నది. ఒకవేళ తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించనియెడల ఈ బంగారాన్ని వేలం వేసే అవకాశం ఉంటుంది.

ఆరు నెలల్లో 50 శాతం వృద్ధి

పసిడి తాకట్టుపై రుణాలు తీసుకునేవారి సంఖ్య గణనీయంగా పెరగడంతో సెంట్రల్ బ్యాంక్ ఆందోళన వ్యక్తంచేసింది. గతేడాది సెప్టెంబర్ నుంచి ఇప్పటి వరకు పసిడి రుణాలు 50 శాతం పెరిగాయి. పసిడి వినిమయంలో రెండో అతిపెద్ద దేశమైన భారత్‌లో గోల్డ్ లోన్లకు అత్యధిక మంది ఆకర్షితులవుతున్నారు. గతేడాది సెప్టెంబర్‌లో ఎన్‌బీఎఫ్‌సీల గోల్డ్ లోన్లపై పరిమితులు విధించిన విషయం తెలిసిందే. గడిచిన 12 నుంచి 16 నెలల మధ్యకాలంలో నాన్-బ్యాంకింగ్ సంస్థలు జారీ చేసిన గోల్డ్ లోన్లపై ఆర్బీఐ ఆడిటింగ్ నిర్వహించగా, దీంట్లో ఎన్నో అనుమానాలు తలెత్తాయని, తీసుకున్నవారిలో సగానికి పైగా మంది వేరే అవసరాలకు వినియోగించారనే అనుమానం వ్యక్తంచేసింది.

కొలువులు ఆగమాగం

అన్ని రంగాలకూ ట్రంప్ సుంకాల సెగ • ఆందోళనలో ఉద్యోగుల భవిష్యత్తు

ఇప్పటికే మందగమనంలో దేశ జీడీపీ వృద్ధి • గుబులు పుట్టిస్తున్న కొత్త సవాళ్లు



న్యూఢిల్లీ, మార్చి 7: అమెరికా అధ్యక్షుడి పోకడ.. ఆయా దేశాల్లో పెద్ద ఎత్తునే ఉద్యోగుల ఉసురు తీసేలా ఉన్నది. ఆ జాబితాలో భారత్ కూడా కనిపిస్తుండటం ఆందోళన కలిగిస్తున్న అంశం. అవును.. ఇప్పటికే ద్రవ్యోల్బణం, తయారీసహా కీలక రంగాల్లో నిస్తేజం, జీడీపీ వృద్ధిరేటు మందగమనం, అధిక వడ్డీరేట్ల వంటి సమస్యలతో సతమతమవుతున్న దేశీయ వ్యాపార, పారిశ్రామిక రంగాన్ని ఇప్పుడు అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్ సుంకాల హెచ్చరికలు భయపెడుతున్నాయి. ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై సుంకాలుంటాయంటున్న ట్రంప్ ప్రకటనలు నిజమైతే.. ఇండస్ట్రీ కుదేలవడం ఖాయమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతుండటం గమనార్హం. ముఖ్యంగా భారతీయ తయారీ, ఎగుమతుల రంగాలకు గట్టి ఎదురు దెబ్బేనంటున్నారు.

ఇదీ సంగతి..

'ఈ ఇంటికి ఆ ఇల్లు ఎంత దూరమో.. ఆ ఇంటికి ఈ ఇల్లూ అంతే దూరం' అంటున్నారు యూఎస్ బాస్ ట్రంప్. దీంతో ఆయా రంగాల్లో ఇప్పుడు అమెరికా వస్తూత్పత్తులపై భారత్ విధిస్తున్న సుంకాలకు తగ్గట్టుగా భారతీయ వస్తూత్పత్తులపై అమెరికా సుంకాలను వేయనున్నది. భారతీయ రత్నాలు, ఆభరణాల పరిశ్రమ విషయానికే వస్తే.. ట్రంప్ సుంకాల ప్రభావం దీనిపై భారీగానే ఉండే వీలున్నది. ప్రస్తుతం భారతీయ నగలకు అమెరికాలో మంచి డిమాండ్ ఉన్నది. దీంతో అక్కడికి మన ఎగుమతులు భారీగానే జరుగుతున్నాయి. అయితే సుంకాలు పెంచితే వీటి ధరలు అమాంతం పెరిగిపోతాయి. దాంతో వ్యాపారాలకు దెబ్బే. అమెరికా నుంచి భారత్‌కు వస్తున్న జ్యుయెల్లరీపై వాటి విలువలో కేంద్ర ప్రభుత్వం 20 శాతాన్ని సుంకాలుగా వసూలు చేస్తున్నది. కానీ భారత్ నుంచి అమెరికాకు చేరుతున్న నగలపై అక్కడ పడుతున్నది గరిష్ఠంగా 5.5-7 శాతమే. ఇక సానబెట్టిన వజ్రాలపై ఇక్కడ 5 శాతం సుంకం పడితే.. అమెరికాలో ఏమీ లేదు. ఈ లెక్కన ట్రంప్ హెచ్చరించినట్టుగా సుంకాలు పడితే జెమ్స్ అండ్ జ్యుయెల్లరీ ఇండస్ట్రీ కుదేలైనట్టే. దేశంలో 2 లక్షలకుపైగా జనాభా ఈ రంగం ద్వారా ఉపాధి పొందుతున్నది. వీరిలో మహిళలే ఎక్కువ. ఇప్పుడు టారిఫ్‌ల సెగ వీరందరికీ తగులుతున్నట్టే. ఇలాగే అనేక రంగాల పరిస్థితి నెలకొన్నది.

ఐటీ రంగానికీ తిప్పలే

భారతీయ ఐటీ రంగానికున్న ప్రధాన మార్కెట్లలో అమెరికా ఒకటి. అయితే తొలిసారి అగ్రరాజ్య అధ్యక్షుడైనప్పుడే దేశీయ ఐటీ రంగాన్ని ట్రంప్ తీవ్రంగా దెబ్బతీశారు. వీసా నిబంధనలు కఠినతరం, ప్రాజెక్టుల్ని దూరం చేయడం, అమెరికాలో అమెరికన్లతోనే పనిచేయించాలనడం వంటివి ఇండియన్ ఐటీ ఇండస్ట్రీకి ఇబ్బందుల్ని తెచ్చిపెట్టాయి. ఇక్కడి ఐటీ ఉద్యోగ నియామకాలనూ ప్రభావితం చేశాయి. అమెరికాలోనూ భారతీయులకు ఉద్యోగాలు తగ్గిపోయాయి. మళ్లీ ఇప్పుడు ట్రంప్ రావడంతో ఐటీ రంగంలోనూ ప్రకంపనలు మొదలవుతున్నాయి. ఇప్పటికే ఏఐ దెబ్బకు రిక్రూట్‌మెంట్లు మందగించిన విషయం తెలిసిందే. మొత్తానికి ట్రంప్.. ప్రధాని మోదీకి మధ్య సత్సంబంధాలే ఉన్నప్పటికీ.. దేశ ప్రయోజనాలే ముందు అంటున్నారు ట్రంప్. నిజానికి అమెరికా మోటర్‌సైకిళ్లు, విస్కీలపై 20 నుంచి 50 శాతం మేర సుంకాలను కేంద్రం తగ్గించింది. మరికొన్నింటిపైనా సమీక్ష జరుపుతున్నది. మరోవైపు వాణిజ్య మంత్రి గోయల్ అమెరికాలో చర్చల కోసం వెళ్లారు. ఇవన్నీ ఏ మేరకు ఫలిస్తాయో చూడాల్సిందే.

జాబ్ మార్కెట్ మటాష్!

ఇటీవలికాలంలో జాబ్‌మార్కెట్ అల్లకల్లోలంగానే తయారైంది. కృత్రిమ మేధస్సు (ఏఐ) దెబ్బకు ఉద్యోగావకాశాలు భారీగానే కోల్పోవాల్సి వస్తున్నది. దీనికితోడు దేశ, విదేశీ ప్రతికూల పరిస్థితులతో కంపెనీల ఆదాయాలు, లాభాలు తగ్గుముఖం పట్టాయి. ఫలితంగా కొత్త నియామకాలు అంతంతమాత్రంగానే తయారయ్యాయి. ఈ నేపథ్యంలో అమెరికా సుంకాలను పెంచితే.. ఆ ప్రభావం అక్కడి మార్కెట్‌లో మన వస్తువులకున్న డిమాండ్‌ను తప్పక ప్రభావితం చేయగలదు. ఇదే జరిగితే ఇక్కడి నుంచి అక్కడికి ఎగుమతులు పడిపోయి.. ఉత్పత్తి మందగిస్తుంది. దాంతో అంతిమంగా నష్టపోయేది ఉద్యోగులేనన్నది మార్కెట్ నిపుణుల విశ్లేషణ. నిజానికి కరోనా ప్రభావం నుంచి ఇప్పుడిప్పుడే మార్కెట్ కోలుకుంటున్నది. ఈ సమయంలో ట్రంప్ సుంకాల పిడుగు అంగట్లో గట్టిగానే అలజడులను సృష్టిస్తున్నదని చెప్పవచ్చు.

సుంకాలతో ఇబ్బందులు	ప్రభావిత రంగాలు	ఉపశమనం ఎలా?
భారంగా ఎగుమతుల ఖర్చులు	రత్నాలు, ఆభరణాలు	తయారీకి ప్రభుత్వ ప్రోత్సాహకాలు
పడిపోనున్న మార్కెట్ వాటా	ఫార్మా ఇండస్ట్రీ	పరిశ్రమలకు పన్ను మినహాయింపులు
తయారీ రంగం కుదేలు	ఉక్కు, అల్యూమినియం	సులభంగా రుణ లభ్యత
ఉద్యోగుల తొలగింపులు	టెక్స్‌టైల్స్ పరిశ్రమ	విదేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు
ఆర్థిక వ్యవస్థలో మందగమనం	ఎలక్ట్రానిక్స్	వినియోగదారుల కొనుగోలు శక్తి బలోపేతం

- *టారిఫ్‌ల దెబ్బకు వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో అమెరికాకు భారతీయ ఎగుమతులు 2 నుంచి 7 బిలియన్ డాలర్ల మేర పడిపోయే అవకాశం ఉందంటున్న ఇండియా రేటింగ్స్.*
- *ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) ఏప్రిల్-డిసెంబర్‌లో అమెరికాకు భారత ఎగుమతులు గతంతో పోల్చితే 5.57 శాతం పెరిగి 59.93 బిలియన్ డాలర్లుగా నమోదు. అమెరికా నుంచి దిగుమతులు కూడా 1.91 శాతం పెరిగి 33.4 బిలియన్ డాలర్లకు చేరిక.*
- *అమెరికా పెంచే సుంకాలతో భారత జీడీపీ వృద్ధిరేటు 5 నుంచి 10 బేసిస్ పాయింట్లు క్షీణించే వీలుందంటున్న ఇండియా రేటింగ్స్ ప్రధాన ఆర్థికవేత్త దేవేంద్రకుమార్ పంత్.*

SBI

మహిళలకు ఎస్బీఐ చౌక రుణాలు

'నారీ శక్తి' డెబిట్ కార్డు పరిచయం

ముంబై, మార్చి 7: ఔత్సాహిక మహిళా వ్యాపార, పారిశ్రామికవేత్తలకు తక్కువ వడ్డీరేటుకే పూచీకత్తు లేకుండా రుణాలు మంజూరు చేస్తామని శుక్రవారం ఎస్బీఐ ప్రకటించింది. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం కావడంతో 'అస్మిత' పేరిట ఈ ప్రత్యేక లోన్లకు ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం శ్రీకారం చుట్టింది. బ్యాంక్ చైర్మన్ సీఎస్ శెట్టి మాట్లాడుతూ.. మహిళల ఆధ్వర్యంలో నడిచే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలకు వేగంగా, సులభంగా ఈ రుణాలను అందజేస్తామన్నారు. ఇదిలావుంటే 'నారీ శక్తి' ప్లాటినమ్ రూపే డెబిట్ కార్డునూ ఎస్బీఐ ఈ సందర్భంగా తీసుకొచ్చింది.

బీవోబీ నయా అకౌంట్స్

ప్రవాస భారతీయ మహిళల కోసం బ్యాంక్ ఆఫ్ బరోడా శుక్రవారం 'బోబీ గ్లోబల్ వుమెన్ ఎన్ఆర్ఈ, ఎన్ఆర్‌వో సేవింగ్స్ అకౌంట్'ను అందుబాటులోకి తెచ్చింది. గృహ, వాహన రుణాలపై చౌక వడ్డీ, తక్కువ ప్రాసెసింగ్ చార్జీలు, లాకర్ అద్దెపై 100 శాతం రాయితీ, ఎయిర్‌పోర్టుల్లో ఉచితంగా దేశీయ, అంతర్జాతీయ లాంజ్ సౌకర్యం పొందేలా కస్టమైజ్డ్ డెబిట్ కార్డు వంటి ప్రయోజనాలు ఈ ఖాతాదారులకుంటాయి.

ఎంఎస్ఎంఈలకు ప్రత్యేక క్లస్టర్లు

రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, మార్చి 7 (నమస్తే తెలంగాణ): తెలంగాణ బ్రాండ్‌ను విశ్వవ్యాప్తం చేసేందుకుగాను ఎంఎస్ఎంఈలకోసం ప్రత్యేకంగా క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఎఫ్‌టాప్సీ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో 'ఎంఎస్ఎంఈ స్పార్క్-2.0' పేరిట ఏర్పాటు చేసిన సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎంఎస్ఎంఈ నిర్వాహకుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, వారి ఉత్పత్తులను అంతర్జాతీయంగా మార్కెటింగ్ చేసుకొనేందుకు తగిన ప్రోత్సాహం అందిస్తామని పేర్కొన్నారు.

ఐఐటీ హైదరాబాద్‌తో కోలిండియా జట్టు

హైదరాబాద్, మార్చి 7 (నమస్తే తెలంగాణ) : పర్యావరణహిత, ఉద్గార రహిత బొగ్గు, ఇంధనాలపై పరిశోధనలకోసం ఐఐటీ హైదరాబాద్‌తో కోల్ ఇండియా కీలక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. రూ.98 కోట్ల గ్రాంట్‌తో సెంటర్ ఆఫ్ క్లీన్ కోల్ ఎనర్జీ అండ్ నెట్ జీరో(క్లీన్జ్) సంస్థను ఐఐటీహెచ్‌లో నెలకొల్పేందుకు ఇరు సంస్థలు జట్టుకట్టాయి. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్ర బొగ్గుశాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి సమక్షంలో కోలిండియా సీఎండీ పీఎం ప్రసాద్, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ బీఎస్ మూర్తిలు పరస్పర ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.

ఖర్చు తగ్గాలి: సింగరేణి సీఎండీ

బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గినప్పుడే సంక్షేమం సాధ్యమని, ఉద్యోగుల పని సంస్కృతి మరింత మెరుగుపడాల్సిన అవసరముందని సింగరేణి సీఎండీ ఎన్ బలరాం పేర్కొన్నారు. శుక్రవారం సింగరేణిభవన్‌లో 38వ స్ట్రక్చర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సింగరేణి బొగ్గు విక్రయ ధరలు కోల్ ఇండియా, విదేశీ బొగ్గు కన్నా అధికంగా ఉన్నాయని, దీంతో ఈ బొగ్గుకు డిమాండ్ క్రమంగా పడిపోతున్నదని, ఇది ఆందోళనకరమన్నారు.

దక్షిణ మధ్య రైల్వే

Follow us on X @SCRailwayindia

ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

టెండర్ ప్రకటన నం. 09/2025
తేది: 07-03-2025

PUB/0237/25

స్టోర్స్ ఐటమ్‌ల సరఫరా ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన దిగువ టెండర్లు ఆన్‌లైన్ ద్వారా విడుదల చేయబడినవి. టెండరుదార్లు వెబ్‌సైట్ **www.ireps.gov.in**ను దర్శించి, వారి ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయాల్సిందిగా కోరబడుతున్నారు. టెండరు వివరణ, పరిమాణం, బయానా, SDను వెబ్‌సైట్‌లో చూడవచ్చును. మాన్యువల్‌గా దాఖలు చేసిన ఆఫర్లు అంగీకరించబడవని గమనించగలరు. పోస్టు ద్వారా పంపిన ఆఫర్లు పరిశీలించబడవు. **టెండరు ముగింపు సమయం టెండరు గడువు తేదీన 14.30 గం.లు.** "అన్ని దేశీయ ఆఫర్ల కొరకు EMD, **www.ireps.gov.in**లో లభించే విధంగా పయా ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా మాత్రమే అంగీకరించబడతాయి.

టెండర్ సం.	సంక్షిప్త వివరణ
29251101	Wap7/ Wag 9 లోకోల కొరకు స్పెరికోబ్లోక్
25254632	ట్యాప్ చార్జర్ కన్‌సిస్టింగ్ AOH క్విట్
LN255335	ఫైవ్ ఎలక్ట్రికల్లీ ఆపరేటెడ్ సెట్
29255001	మౌంటింగ్‌తో మెయిన్ కంప్రెసర్
33251640	LHBAC కొరకు మస్ట్ ఛేంజ్ ఐటమ్స్
30253649	హెక్ హెడ్ బోల్ట్
33251165	బ్రేక్ కాలిపర్ యూనిట్
30253621	అప్పర్ ఫ్రాంజ్ సెట్
25255003A	2x130KVA స్టాటిక్ కన్వర్టర్
25255007	హెలికాల్ స్ప్రింగ్స్ సెట్
30253489	పూర్తి లెవెలింగ్ వాల్వ్
30253641	సైడ్ ఫ్రాంజెస్ సెట్

గమనిక: టెండరు తెరచు గడువు తేదీలు 20-03-2025న క్ర.సం.01, 25-03-2025న క్ర.సం.02&03, 27-03-2025న క్ర.సం. 04, 01-04-2025 న క్ర.సం. 05, 02-04-2025న క్ర.సం.06 నుండి 10, 03-04-2025న క్ర.సం.11 & 12.

సవరణ

టెండర్ నోటీసు నం. 08/2025 తేది: 18-03-2025 టెండర్ నం. 90255008 గడువు తేది 18-03-2025. అర్హతా ప్రమాణాలు, బయానా దాఖలకు మినహాయింపునకు సవరణ జారీచేయబడినదని టెండరుదార్లు గమనించగలరు.

పైన తెలిపిన టెండర్లతోపాటు రూ. **50 లక్షల** కంటే ఎక్కువ విలువ గల ఇతర టెండర్లు కూడా ఉన్నాయి. వివరాల కొరకు పై రైల్వే వెబ్‌సైట్ దర్శించగలరు.

ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్, సికింద్రాబాద్

టెండరు నోటీస్ నం. PCME/SCR/Mech/02/2025/ATL, తేది: 07-03-2025

PUB/0238/25

టెండరు నం.: CR/Mech/02/2025/ATL, తేది 07-03-2025 **టెండరు రకం:** వర్క్ టెండర్ (2 ప్యాకెట్), పని పేరు: వేగన్ వర్క్‌షాప్/రాయనపాడు వద్ద ఇండస్ట్రీ 4.0/రిమోట్ ఫ్యూచర్స్‌తో స్పెసిఫికేషన్ నం. COFMOW/ CNC/ATL Ra 0.8/2017 ప్రకారం CNC యాన్షిల్ టర్నింగ్ లాథె సరఫరా, స్థాపన మరియు పని చేయించుట (టర్న్‌కీ ప్రాతిపదికన). ప్రకటిత వ్యయం: రూ. 6,23,43,278.94 **బయానా/ బిడ్ సెక్యూరిటీ:** రూ. 4,61,700/- **టెండర్ డాక్యుమెంట్ ధర:** లేదు. **టెండర్ ముగింపు తేది/సమయం:**02-04-2025న 15.00 గం. **టెండరు తెరచు తేది/సమయం:** 02-04-2025న 15.30 గం. **ఆఫర్ చెల్లుబాటు:** 60 రోజులు, **పూర్తిచేయు కాలం:** లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ (LOA) జారీ తేది నుండి 18 నెలలు.

ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజినీర్/ సికింద్రాబాద్

టెండరు ప్రకటన నెం. 08 నుండి 11_DRM_W_HYB_25, తేది: 06-03-2025

PUB/0239/25

దిగువ పనుల కోసం డివిజినల్ రైల్వే మేనేజర్/పనులు, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున **28/03/2025**న **15:00** గంటల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా బహిరంగ టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నెం. 08 DRM_W_HYB_25, **పని పేరు:** హైదరాబాద్ డివిజన్: ధర్మాబాద్ వద్ద 06 బెడ్ బ్యాచ్‌లర్ లేడీస్ రెస్ట్ రూమ్, కిచెన్, ఫర్నిచర్ సహా మొ॥ వాటితో పాటు RPF అవుట్ పోస్ట్ ఆఫీస్ బిల్డింగ్, లాకప్ సహా, టాయిలెట్స్ మొ॥ వాటి యొక్క నిర్మాణం. వర్క్ బి-హైదరాబాద్ డివిజన్: ADEN/NZB అధికార పరిధి క్రింద DAB వద్ద స్టాఫ్ క్వార్టర్ల కోసం ఫ్లై వూఫ్ మెష్ మరియు కిచెన్ ప్లాట్‌ఫారం, టాయిలెట్లు, పార్కింగ్ షెడ్లు, ఇంటర్నల్ సర్వీస్ రోడ్లు, ప్లింత్ ప్రొటెక్షన్ వర్క్స్, వాటర్ సప్లై అరేంజ్‌మెంట్స్, లీకీ రూఫ్, డ్రెయిన్‌కు అభివృద్ధి. **సుమారు విలువ రూ.:** 2,91,13,661.00, **బయానా రూ.:** 2,95,600.00.

టెండర్ నెం. 09 DRM_W_HYB_25, **పని పేరు:** MUE BKU సెక్షన్ మరియు JKM-BDHN సెక్షన్: 12 నెలల కాలవ్యవధి కోసం SSE/P.W/NZB & UMRI యొక్క అధికార పరిధి క్రింద రక్షణ సంబంధిత ట్రాక్ నిర్వహణ పనుల ప్రతిపాదన (01 సంవత్సరం). **సుమారు విలువ రూ.:** 3,43,17,617.00, **బయానా రూ.:** 3,21,600.00.

టెండర్ నెం. 10 DRM_W_HYB_25, **పని పేరు:** ADEN/MED అధికార పరిధి యొక్క అధికార పరిధి క్రింద రక్షణ సంబంధిత ట్రాక్ నిర్వహణ పనుల కొరకు ప్రతిపాదన (SSEP.W/MED మరియు SSE/P.W/WDR సెక్షన్స్). **సుమారు విలువ రూ.:** 3,73,19,222.00, **బయానా రూ.:** 3,36,600.00.

టెండర్ నెం. 11 DRM W HYB 25, **పని పేరు:** HYB డివిజన్: మాసాయిపేట వద్ద కొత్త గూడ్స్‌షెడ్ యొక్క అభివృద్ధి: ఎ) 700x16 మీటర్ల స్లిప్‌పర్ మాటింగ్‌తో గూడ్స్ ప్లాట్‌ఫారం. బి) కాంక్రీట్ పేవ్‌మెంట్ మరియు లైటింగ్ సదుపాయాలతో తెరచిన మరియు ప్రత్యేక ఎంట్రీ కోసం 8 మీటర్ల వెడల్పుతో రెండు అప్రోచ్ రోడ్లు. సి) రిటైనింగ్ వాల్ మరియు డ్రెయిన్ యొక్క ఏర్పాటు. డి) PF లోడింగ్/అన్‌లోడింగ్ అంతటా 8 హైమాస్ట్ లైట్స్. **సుమారు విలువ రూ.:** 7,11,37,190.00, **బయానా రూ.:** 5,05,700.00.

సీనియర్ DEN/Co-ord/హైదరాబాద్

టెండర్ నం.07GTL-EM-39-2024-25 తేది: 07-03-2025

PUB/0240/25

దిగువ పనుల కోసం భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/నిర్వహణ/గుంతకల్ వారు ఇ-టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నం.GTL-EM-39-2024-25, **పని పేరు: గుంతకల్ డివిజన్-** DLS/GY ఎలక్ట్రిక్ లోకో మోటివ్‌ల హోమింగ్ కోసం డీజిల్ షెడ్‌లలో సౌకర్యాల పెంపుదల డిపో/గుత్తి ఎలక్ట్రికల్ అరేంజ్‌మెంట్స్, **సుమారు విలువ:** రూ. 62,21,782.00, **బయానా:** రూ.1,24,400.00.

ముగింపు తేది మరియు సమయం: 28-03-2025న 15.00 గంటలు.

టెండర్ బిడ్డింగ్ & ఇతర వివరాల బిడ్డింగ్ కోసం **http://www.ireps.gov.in**కు లాగిన్ అవ్వండి. టెండర్ సవరణ ఏదైనా ఉంటే ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడుతుంది.

గమనిక: ఈ ఇ-టెండర్‌లో పాల్గొనడానికి/బిడ్ చేయడానికి, టెండర్‌దారు చెల్లుబాటు అయ్యే DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్) కలిగి ఉండాలి.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/నిర్వహణ / గుంతకల్

టెండర్ నం.GTL-EM-46-2024-25 తేది: 07-03-2025

PUB/0241/25

దిగువ పనుల కోసం భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/నిర్వహణ/గుంతకల్ వారు ఇ-టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నం.GTL-EM-46-2024-25, **పని పేరు: గుంతకల్ డివిజన్-** GTL స్టేషన్‌లోని వాటర్ హైడ్రెంట్‌ల వద్ద పాత్‌వే లైటింగ్‌కు మెరుగుదలలు మరియు GTL మరియు TPTY వద్ద పిట్ లైటింగ్. **సుమారు విలువ:** రూ. 1,05,50,618.60, **బయానా:** రూ. 2,02,800.00.

ముగింపు తేది మరియు సమయం: 28-03-2025న 15.00 గంటలు.

టెండర్ బిడ్డింగ్ & ఇతర వివరాల బిడ్డింగ్ కోసం **http://www.ireps.gov.in**కు లాగిన్ అవ్వండి. టెండర్ సవరణ ఏదైనా ఉంటే ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడుతుంది.

గమనిక: ఈ ఇ-టెండర్‌లో పాల్గొనడానికి/బిడ్ చేయడానికి, టెండర్‌దారు చెల్లుబాటు అయ్యే DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్) కలిగి ఉండాలి.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/నిర్వహణ / గుంతకల్

A0302

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

అమ్మ తర్వాతే జగమంతా: జస్టిస్ సుజయ్ పాల్

మాట్లాడుతున్న హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్

హైదరాబాద్, మార్చి 7 (నమస్తే తెలంగాణ): 'మా అమ్మే నా జీవిత ఉచ్ఛ్వాస నిశ్వాసాలు. నేను ఉన్నత స్థితికి చేరేందుకు నిజజీవిత తెరపై ఆమే వీరోచిత కథానాయిక పాత్ర పోషించారు. నాకు ఊహ తెలియని 15 నెలల వయసులో నా తండ్రి చనిపోతే అమ్మే అన్నీ తానై పెంచారు. అంతేకాకుండా రాష్ట్రపతి చేతులమీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డును సైతం అందుకున్నారు. అలాంటి అమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆమె తర్వాతే జగమంతా అంటే పూర్తి న్యాయం చేసినట్టు అవుతుంది' అని హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ తన తల్లి గురించి ఎంతో గర్వంగా చెప్పారు. శుక్రవారం హైకోర్టు న్యాయవాదుల సంఘం నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. జిల్లా కోర్టుల్లో మహిళా జడ్జీల సంఖ్య పెరుగుతుండటం స్వాగతనీయమని పేర్కొన్నారు. గౌరవ అతిథిగా హాజరైన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమీ భట్టాచార్య ప్రసంగిస్తూ.. మహిళలకు రిజర్వేషన్ల కల్పన హర్షణీయమని కొనియాడారు. మహిళా సాధికారత వల్ల సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పరిఢవిల్లుతుందని జస్టిస్ సూరేపల్లి నంద తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షురాలు దీప్తి, కార్యదర్శులు శాంతిభూషణ్ రావు, జీ సంజీవరెడ్డి, సంయుక్త కార్యదర్శి వీ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహుడి ఎదుర్కోలు

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి, మహాలక్ష్మి అమ్మవారికి ఎదుర్కోలు మహోత్సవం శుక్రవారం రాత్రి నయనానందకరంగా సాగింది. తూర్పు రాజగోపురం ఎదురుగా తిరుమాఢవీధుల్లో వేదపండితులు వేడుక నిర్వహించారు. నరసింహస్వామిని అశ్వ వాహనంపై కల్యాణ మండపం నుంచి ఉత్సవ మండపానికి ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఉదయం జగన్మోహిని అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్య ఘట్టమైన లక్ష్మీనరసింహస్వామి తిరుకల్యాణ మహోత్సవం శనివారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. 10 వేల మంది వీక్షించే విధంగా కొండపైన, కొండకింద ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. – యాదగిరిగుట్ట:

మాజీ కార్పొరేటర్ సునరితారెడ్డికి పుత్రశోకం

- **రోడ్డు ప్రమాదంలో కనిష్కరెడ్డి మృతి**
- **మూసారాంబాగ్‌లో విషాద ఛాయలు**

మలక్‌పేట, మార్చి 7: మూసారాంబాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి కుమారుడు కనిష్కరెడ్డి రోడ్డు ప్రమాదంలో (19) మృతి చెందారు. టెక్ మహీంద్రా కళాశాలలో బీటెక్ సెకండియర్ చదువుతున్న కనిష్కరెడ్డి గురువారం రాత్రి జూబ్లీహిల్స్‌లోని స్నేహితుని ఇంట్లో